వెన్నుపోటు చంద్రబాబు నైజం



వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: వెన్నుపోటు సీఎం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గండివలస ఆనందరావు, ఎంపీపీ సవర సావిత్రి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణలు అన్నారు. కొత్తూరులోని వైఎస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వై.ధర్మారావు, ఎ.నాగేశ్వరరావు, రంజిత్ కుమార్, వి.లక్ష్మీనారాయణ, డి.గణేష్, అప్పన్న, జమ్మయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వెన్నుపోటు పొడిచారు



ఎల్.ఎన్.పేట: వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి తదితరులు

ఎల్.ఎన్.పేట: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఎల్.ఎన్.పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తిలు అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు పుస్తకావిష్కరణ శుక్రవారం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివ రావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, లక్ష్మీనర్సుపేట సర్పంచ్ ముగడ దివాకర్, పార్టీ నాయకులు కొల్ల కృష్ణ, లోచర్ల మల్లేశ్వరరావు, పల్లి సంజీవ్, ఈగల చిన్నారావు, కాగాన సింహాచలం, బలగ గోవిందరావు, పనుకు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: మండల కేంద్రంలో శుక్రవారం వెన్నుపోటు పుస్తకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పోలాకి జయమునిరావు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు భాస్కర దాస్, ఎంపీటీసీ సలాన చిట్టి, యోగేశ్వరరావు, బొంతు రవి, సవర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. జిల్లాలోని పలుచోట్ల యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసనాలు శుక్రవారం వేశారు. అలాగే ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ యోగా సాధన చేయాలని సూచించారు.
– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: సత్యవరం పాఠశాలలో యోగా అక్షరమాలలో విద్యార్థులు



సారవకోట: అవలింగి జేబీటీ పాఠశాలలో...



బూర్జ: కొల్లివలస కేజీబీవీలో విద్యార్థుల ఆసనాలు

రైతులందరికీ విత్తనాలు

జలుమూరు: ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులందరికీ విత్తనాలు అందిస్తున్నామని ఏవో కె.రవి కుమార్ అన్నారు. శుక్రవారం జోనంకి రైతుసేవా కేంద్రంలో రికార్డులు తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. ప్రధానంగా ప్రతీ రైతు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రైతులకు కావాల్సిన విత్తన రకాలు అడిగి ఇండెంట్ పెట్టాలని సూచించారు. ఆయనతో పాటు వీఏఏలు రాజశేఖర్, సంతోషి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న కర్రెన్న కుటుంబ సభ్యులు

కొత్తూరు: మండలంలోని గూనభద్ర అపోజిట్ ఆర్‌ఆర్ కాలనీలో భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి కాలనీకి చెందిన గండివలస వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త కర్రెన్న, కుమారుడు వేంకటేష్, వంద దంపతులు రూ.50 వేల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు పెదకోట సాదుబాబు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



భుజింగరావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రెడ్డి శాంతి తదితరులు

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధి అచ్యుతాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మజ్జి భుజింగరావు, మజ్జి తిరుపతిరావుల తల్లి మజ్జి బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం పరామర్శించారు. ఆమెతో పాటు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, పార్టీ వైస్ ప్రెసిడెంట్‌లు గోకవలస రాము, బి.నారాయణమూర్తి, ఎరుకొల వెంకటరమణ, మజ్జి వరదరాజు, బి.శ్రీధర్, రేగేటి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

మెళియాపుట్టి: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులైజ్ చేయకుండా డీఎస్సీ జనరల్ నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదని ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, గిరిజన చైతన్య వేదిక మండల అధ్యక్షుడు కూర్మారావు అన్నారు. శుక్రవారం అచ్చనాపురం గ్రామంలో గిరిజన ఉద్యోగుల చైతన్య వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో కాంట్రాక్ట్, ఒప్పంద ప్రాతిపదికన ఎంతోమంది గిరిజన ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. అందువలన వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. డీఎస్సీలో కనీసం ఎటువంటి ముందస్తు హామీ ఇవ్వకుండా ఇష్టారీతిలో ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. దీనిపై హైకోర్టులో కేసు సైతం నమోదైన విషయం తెలిసిందేనని, ప్రభుత్వం పునరాలోచించాలని సూచించారు. కార్యక్రమంలో సవర చొక్కారావు, సింహాచలం, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అరాచకాలకు మూల్యం చెల్లించక తప్పదు

సరుబుజ్జిలి: టీడీపీ నేతలు చేస్తున్న అరాచకాలకు ప్రజాక్షేత్రంలో మూల్యం చెల్లించుకోకతప్పదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ హెచ్చరించారు. రాజకీయ కారణాలతో చిగురువలస కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త జరుగుళ్ల రాజారావు ఇంటిని కూటమి నేతలు కక్షకట్టి కూల్చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రవికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కూల్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు తుంగలోకి తొక్కిందని, ఇదేంటని ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. అధికార పక్ష ప్రధాన నేతలు లిక్కర్, ఇసుక, భూదందాలతో అక్రమంగా సంపదిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ సానుభూతిపరులపై అక్రమ కేసులు, ఉద్యోగాలు, పింఛన్ల తొలగింపు తప్ప నియోజకవర్గానికి ఒరిగిందేమిలేదన్నారు. ఇప్పటికైనా అధికార పక్షనేతలు కక్షపూరిత రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవుపలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, డకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, పార్టీ నేతలు అత్తులూరి రవికాంత్, కొవిలాపు చంద్రశేఖర్, మెట్ట నందేశు, కెప్టెన్ రామారావు, చల్ల యర్రయ్య, పల్లి శాంతారావు, ముద్దాడ రంజిత్, దనాల చిరంజీవి, బేపల రవి పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న చింతాడ రవికుమార్



కూటమి పాలన మోసాలమయం

హిరమండలం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన మొత్తం మోసాలతోనే సాగుతోందని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యాలను ఎండగడుతూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ముద్రించిన 'జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వంగపల్లి చిన్నారావు, లోలుగు లక్ష్మణరావు, మామిడి గంగాధర్‌రావు, జి.సుధీర్, మూకళ్ల చిన్నయ్య, మీసాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పార్టీ నాయకులతో మామిడి శ్రీకాంత్



పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

హిరమండలం: వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర తూర్పుకాపు కుల విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని సుభలయ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ త్రినాథరావు, బలగ వెంకటరమణ, టంకాల వెంకటరమణ, అల్లు శంకరరావు, తిరుపతిరావు, పుదిలాపు శ్రీరాములు, గొర్ల మోహనరావు, గొల్లంగి మోహనరావు, ఎర్రం నాయుడు, శ్రీనివాసరావు, ఆనందరావు, గజపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్లలో ప్రవేశాలకు ఆహ్వానం

బూర్జ: మండలంలోని కొల్లివలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 2025–26 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ డి.దేవేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 25న ఉదయం 10.00 గంటలకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. బాలురకు దుప్పలవలస, బాలికలకు ఎచ్చెర్ల గురుకులంలో పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



పీఎం జుగాను వినియోగించుకోవాలి

కొత్తూరు: పీఎం జుగా సేవలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని సీతంపేట ఐటీడీఏ ఏపీవో చినబాబు కోరారు. మండలంలోని అల్తి పంచాయతీ తామరగూడ గిరిజన గ్రామంలో గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ.. జుగాలో భాగంగా గిరిజన గ్రామల్లో సమస్యలపై సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, జనన, మరణ ధ్రువపత్రాలు వంటివి మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఐటీడీఏ పరిధిలోని 88 గిరిజన గ్రామాల్లో పీఎం జుగా గ్రామసభలు నిర్వహించి గిరిజనులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్స్‌ను ప్రదర్శించారు.























